ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 25 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 65 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్‌లో భారీ వర్షం



# మళ్లీ కరోనా కలకలం.

## కొత్తగా 257 కేసులు

న్యూఢిల్లీ, మే 24(అక్షరం న్యూస్)
యావత్ ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ పూర్తిగా తగ్గిపోయిందని అంతా భావిస్తుండగా, దేశంలోని పట్టణ ప్రాంతాల్లో మహమ్మారి కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతోపాటు మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ నెలలో కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కొత్తగా ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వెలుగు చూశాయని ఇండియన్ సార్స్-కోవ్-2 జినోమిక్స్ కన్సార్టియం (ఐఎన్ఎసఏసీఓజీ) శుక్రవారం తెలిపింది. ఢిల్లీలో 23 మందికి కొవిడ్ సోకినట్లు తేలింది. ఇది ఇన్‌ఫ్లూయెంజా వంటి జ్వరం మాత్రమేనని ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి పంకజ్ సింగ్ చెప్పారు. కొత్తగా నమోదైన కేసుల్లో 53 శాతం నమూనాల్లో జేఎన్.1 వేరియంట్, 26 శాతం బీఏ.2, 20 శాతం ఇతర ఒమ్రికాన్ వేరియంట్‌లున్నట్లు నిర్ధారించారు. ఈ నెలలో కేరళలో 273 మహమ్మారి కేసులు నమోదు కావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెంచాలని అన్ని జిల్లాల వైద్యాధికారులను ఆదేశించింది.



## జూన్‌లో ఒకేసారి

# 3నెలల రేషన్

- రేషన్ షాపుల్లో ఆ నెలంతా సన్నబియ్యం అందజేత
- కేంద్ర ప్రభుత్వం సూచనలకు అనుగుణంగా ముందస్తుగా ఇవ్వాలని రాష్ట్ర సర్కారు నిర్ణయం
- వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల ముప్పు కారణంగానే



# కలిసి పనిచేద్దాం

- టీమిండియా స్ఫూర్తి చాటుదాం.. సాధ్యంకాని లక్ష్యమంటూ ఉండదు
- పెట్టుబడులకు పెద్దపీట వేయండి వికసిత భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యం
- రాష్ట్రాల అభివృద్ధితోనే ఇది సాధ్యం
- నీతి ఆయోగ్ భేటీలో రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు



న్యూఢిల్లీ, మే 24:
"రండి.. కలిసి పనిచేద్దాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీమిండియా' స్ఫూర్తితో పనిచేస్తే సాధ్యం కాని లక్ష్యమంటూ ఏమీ ఉండదు." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. శనివారం ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన 10వ నీతి ఆయోగ్ పాలక సమావేశం జరిగింది. 'వికసిత్ భారత్ 2047 కోసం వికసిత రాష్టాలు' అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో మరింత వేగం పుంజుకోవాల్సి ఉందన్నారు. "అభివృద్ధి పనుల వేగం మరింత పెరగాల్సి ఉంది. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా స్ఫూర్తితో కలిసి పనిచేస్తే అసాధ్యమంటూ ఏమీ ఉండదు." అని వ్యాఖ్యానించారు. "వికసిత భారత్.. అనేది ప్రతి భారతీయుడి లక్ష్యం. ఈ క్రమంలో ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే..

## కశ్మీర్‌లో రాహుల్

# పర్యటన

### పాకిస్థాన్ దాడుల బాధిత కుటుంబాలకు భరోసా





న్యూఢిల్లీ, మే 24: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాం?ధీ శనివారం జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో పర్యటించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ బలగాలు చేసిన షెల్లింగ్ దాడుల ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఏ మూల చూసినా ధ్వంసమైన ఇళ్లులు, తడిబారిన కళ్లు, ప్రియమైన వారిని కోల్పోయిన బాధాతప్త హృదయాలే కనిపించాయని పేర్కొన్నారు. బాధితుల ఆందోళనలు, సమస్యలను జాతీయ స్థాయిలో లేవనెత్తుతానని వారికి భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్న

## ఇక అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

# స్లాట్ బుకింగ్

- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు
- తొమ్మిది ఎస్ .ఆర్. వోల్లో అదనపు సిబ్బంది
- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్
- వీలైనంత త్వరలో గ్రామపరిపాలనాధికారుల సేవలు
- రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





## అందరికీ ఉపాథి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే

# ప్రభుత్వం లక్ష్యం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం(అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీల సహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్

# జూన్‌లో ఒకేసారి 3నెలల రేషన్

హైదరాబాద్, మే 24 (అక్షరం న్యూస్):
వానకాలంలో భారీ వర్షాలు, వరదలకు అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా పేదలకు మూడునెలల ముందస్తు రేషన్ అందించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం వచ్చే జూన్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని నిర్ణయించింది. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా సన్న బియ్యాన్ని రేషన్ దుకాణాల్లో అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ ఒకటి నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయ్యేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లు, తహసీల్దార్లు, డీటీఎసలను ఆదేశించారు. ఈసారి మూడు నెలల కాలవ్యవధికి అవసరమైన బియ్యం కేటాయింపులు స్టేజ్-1 గోదాముల ద్వారా ఎంఎల్ఎస్ పాయింట్లకు చేర్చే ప్రక్రియ దాదాపుగా పూర్తయిన నేపథ్యంలో వినియోగదారులకు పంపిణీ జూన్ 1వ తేదీ నుంచి 30వ తేదీలోగా పూర్తిచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని చౌహాన్ స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా ప్రజలందరికీ పోర్టిఫైడ్ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి నెల ఇచ్చినట్లుగానే ఆహార భద్రతా కార్డు గలిగిన వారికి తలా 6 కిలోల చొప్పున ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని అందజేస్తారని తెలిపారు. ఎఎఫఎసీ కార్డుదారులకు 35 కిలోల బియ్యం, అన్నపూర్ణ కార్డు దారులకు 10 కిలోల బియ్యం ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఏఏవై కార్డుదారులకు పంచదార రూ. 13.50కి ఒక కిలో చొప్పున ఇస్తారని తెలిపారు. గోధుమలు కిలో రూ. 7 చొప్పున జీహెచ్ఎంసీలో 5 కిలోలు పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ-పాస్ సాంకేతికత ద్వారా నెలనెలకు వేర్వేరు ఈపీవోఎస్ రసీదులు జనరేట్ చేయాలని, బయోమెట్రిక్ ద్వారా ధ్రువీకరణ కూడా నెలనెలకు వేర్వేరుగా చేయాలని అధికారులను ఆదేశించారు.

# అందరికీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం

రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్,విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్,హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి పెట్టుకునేందుకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని అన్నారు. విద్యుత్ విషయంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు.

గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రశ్నించారు.

రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయంఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యే తో కలిసి భట్టి అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, , సింగరేణి సిఎండి బలరాం నాయక్ , రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి ,నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు , సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, మేడ ధర్మారావు , స్వర్ణ నరేందర్, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, కోసూరు శీను , దొబ్బల సౌజన్య , నంబూరి కనకదుర్గ,ధర్నా రాశేఖర్, కొప్పురావూరి శబరి నాథ్ , మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేద్దాం

భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఇది 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష." అని ప్రధాని ఉద్ఘాటించారు. ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం, ప్రతి నగరపాలక సంస్థ, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనేది ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్యసాధనకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే 'వికసిత భారత్' కోసం 2047 వరకు వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలు, మౌలిక వసతులతో ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రధాని సూచించారు.

"ఒక రాష్ట్రం-ఒక ప్రపంచ గమ్యస్థానం.. స్ఫూర్తిని అందిపుచ్చుకుని అభివృద్ధి చేస్తే పొరుగున ఉన్న నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి." అని చెప్పారు. దేశంలో శరవేగంగా పట్టణీకరణ జరుగుతోందని, 'ఫ్యూచర్ రెడీ సిటీస్' దిశగా కలిసి పనిచేయాల్సి ఉందని తెలిపారు. వృద్ధి, సృజనాత్మకత, సుస్థిరత అభివృద్ధికి చోదక శక్తులని ప్రధాని చెప్పారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో మహిళల పాత్రను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెట్టుబడులకు మార్గం సుగమం చేయాలని రాష్ట్రాలను ప్రధాని కోరారు. విధానపరమైన అడ్డంకులను తొలగించడం ద్వారా.. పెట్టుబడులకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరిచేందుకు రెడ్ కార్పెట్ పరవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా విద్య, వ్యవసాయం, ప్రజారోగ్యంపై రాష్ట్రాలు ప్రధానంగా దృష్టిసారించాలని ప్రధాని సూచించారు.

%పస్త.ఇజూస్త

%కాగా, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక శాఖ మంత్రులు, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆ సీఎంలు దూరం

ప్రధాని అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి పలువురు ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య.. బిజీగా ఉన్న కారణంగా హాజరుకాలేదు. అయితే, ఆయన తన సందేశాన్ని లిఖిత పూర్వకంగా పంపించారు. కేరళ సీఎం పినరయి విజయన్ కూడా హాజరుకాలేదు. తనబదులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి కేఎన్ బాలగోపాల్‌ను పంపించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న పుదుచ్చేరి సీఎం రంగస్వామి, బిహార్ సీఎం నీతీశ్‌లు గైర్హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమత కూడా ఈ సమావేశానికి హాజరుకాలేదు.

ఇదో.. వంచన: కాంగ్రెస్

నీతి ఆయోగ్ పాలకమండలిపై కాంగ్రెస్ పార్టీ నిశిత విమర్శలు చేసింది. దీనిని 'అయోగ్యమండలి'గా అభివర్ణించింది. అంతేకాదు.. ఈ సమావేశాన్ని 'వంచన, దారిమళ్లింపు' భేటీగా దుయ్యబట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. "వికసిత భారత్ కోసం ప్రధాని అధ్యక్షతన భేటీ అయ్యారు. కానీ, అధికారంలో ఉన్నవారే తమ మాటలు, చేతల ద్వారా సామాజిక సామరస్యాన్ని ధ్వంసం చేస్తుంటే.. వికసిత భారత్ ఎలా సాధ్యమవుతుంది?." అని జైరాం రమేశ్ 'ఎక్స్'లో ప్రశ్నించారు. "కొందరి దగ్గరే సంపద పోగుపడుతోంది. ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో వికసిత భారత్ సాధ్యమేనా?" అని నిలదీశారు. "నేడు సమావేశమైన నీతి ఆయోగ్ మండలి.. ఓ అయోగ్య మండలి" అని జైరాం వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పతనానికి జైరాం చాలు: బీజేపీ

నీతి ఆయోగ్ భేటీపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. టీఎంసీయూ స్ఫూర్తిని చాటేలా నిర్వహించిన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలోనూ ఆయన తప్పులు వెతకడం, వివాదాలు సృష్టించడం దారుణమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సయ్యద్ షహనాజ్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ పతనానికి జైరాం ఒక్కరు చాలని వ్యాఖ్యానించారు. కాగా, పంజాబ్ సీఎం భగవంత్ మాట్లాడుతూ.. హరియాణాతో జల వివాదాన్ని ప్రస్తావించారు. భాక్రా-నంగల్ డ్యామ్ నుంచి నీటిని ఇచ్చేందుకు అసలు తమ వద్ద నీరు ఉంటేనే కదా? అని ప్రశ్నించారు.

పన్నుల్లో వాటా 50 శాతం: స్టాలిన్

నీతి ఆయోగ్ పాలక మండలి భేటీలో పాల్గొన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్.. రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర పన్నుల వాటాలపై ప్రశ్నించారు. "చట్టబద్ధంగా రాష్ట్రాలకు రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయాల్సి రావడం, వ్యాజ్యాలకు దిగడం, ఏం బాగోలేదు. భారత దేశం వంటి సమాఖ్య ప్రజాస్వామ్యంలో రాష్ట్రాలు ఈ విధంగా దేబిరించాలా?. ఇలా చేయడం వల్ల రాష్ట్రాలే కాదు.. దేశ అభివృద్ధికి కూడా విఘాతం ఏర్పడుతుంది' అని వ్యాఖ్యానించారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 50% కేటాయించాలని డిమాండ్ చేశారు. 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన 41% మేరకైనా పన్నులు తమకు తిరిగి ఇవ్వడం లేదని.. కేవలం 33.16 శాతం మేరకే విదిలిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. "ఒక వైపు రాష్ట్రానికి ఇవ్వాల్సిన పన్నుల వాటాల్లో కోత పెడుతున్నారు. మరోవైపు.. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రాల వాటాను భారీగా పెంచుతున్నారు. ఇది రాష్ట్రాలపై మోపుతున్న అదనపు భారం కాదా?!" అని స్టాలిన్ ప్రశ్నించారు.

## ఇక అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

హైదరాబాద్ : స్టాంప్స్ %ఆ% రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.
ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు.రెండు విడతల్లో కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు.

ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.
స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.
ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు.

అదనపు సిబ్బంది నియామకం..
స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.

# కశ్మీర్‌లో రాహుల్ పర్యటన

రాహుల్ గాంధీ.. ఈనెల 8, 10వ తేదీల మధ్య పాక్ జరిపిన దాడుల్లో దెబ్బతిన్న ఇంటింటికీ తిరిగారు. స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. షెల్లింగ్‌లో గాయపడిన వారిని ఆస్పత్రుల్లో పరామర్శించారు. స్థానికంగా ఉన్న ఒక పాఠశాలను కూడా సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు.

తడిబారిన కళ్లు... బాధాకర స్టోరీలు

బాధిత కుటుంబాలను కలిసిన అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'ఇది ఒక పెద్ద విషాదం. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. నష్టం కూడా భారీగా జరిగింది. ఈ అంశాన్ని జాతీయ స్థాయిలో లేవనెత్తాలని వారు కోరారు. నేను ఆ పని చేస్తాను' అని పేర్కొన్నారు. ఈ దేశభక్తి కుటుంబాలు ప్రతిసారీ ధైర్యం, గౌరవంతో యుద్ధ భారాన్ని మోస్తాయని, వారి ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ బలగాల ఆర్టిలరీ, మోర్టార్ షెల్లింగ్, క్షిపణులు, డ్రోన్ దాడుల్లో పూంచ్ సెక్టార్ ఎక్కువగా ప్రభావితమైంది. మొత్తం 28 మంది మరణించగా, పూంచ్ జిల్లాలోనే 13 మంది మృతిచెందారు. జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా 70 మందికి పైగా గాయపడ్డారు. కాగా, రాహుల్ గాంధీ అంతకుముందు పహల్గాం దాడి తర్వాత ఏప్రిల్ 25న శ్రీనగర్‌లో పర్యటించారు. ఇదిలా ఉండగా, ఢిల్లీలోని ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌ను రాహుల్ గాంధీ శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.


# హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. అరగంటకు పైగా వర్షం పడటంతో రహదారులు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపై వరద నీరు నిలిచిపోవడంతో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, రాయదుర్గం, హైటెక్‌సిటీ, అమీర్‌పేట ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పెద్దపల్లి జిల్లా ఓదెలలో శనివారం ఉదయం వరకు 4.3 సెం.మీ వర్షం కురిసింది. ధర్మారంలో 4.2, భోజన్నపేటలో 3.6, రంగంపల్లిలో 3.3 సెం.మీ వాన పడింది. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, అప్పన్నపేట, తదితర ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిశాయి. ఎలిగేడు మండలం శివపల్లిలో పశువుల కొట్టంపై పిడుగు పడి నాలుగు ఆవులు మృతి చెందాయి. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో గంటపాటు భారీ వర్షం కురిసింది. గోదావరి రోడ్డులోని పలు వాడల్లో మురికి నీరు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు ఇబ్బందిపడ్డారు. ఆసిఫాబాద్ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆసిఫాబాద్ మండలంలోని గుండి పెద్దవాగుపై నిర్మించిన తాత్కాలిక వంతెన వరదకు కొట్టుకుపోయింది. దహెగాం మండలంలో కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసిపోయింది.

# హైదరాబాద్‌కు 800 ఈవీ బస్సులు కేటాయించండి..

కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
హైదరాబాద్ నగరానికి మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు (ఎ%జుఎ%) కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.

ఇటీవల హైదరాబాద్‌కు 2 వేల ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా మరో 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.



తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫిటెడ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ఉన్న ప్రత్యేక పోర్టల్.
నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ %ఆ% రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో అలర్ట్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి ఆదివారం రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.
గత ప్రభుత్వం వీఆర్వో , వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో వీఆర్వో , వీఆర్ఏలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

## మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రానివారు....అధైర్య పడుద్దని అర్హులైన

# ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తాం.. ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు
మంజూరు పత్రాలు అందజేసిన..
ఎమ్మెల్యే రాగమయి దయానంద్
సంక్షేమ పథకాలకు నిధులివ్వకుండా
ఉండటానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు..
ఇందిరమ్మ రాజ్యం..
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి..









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు నిధులు ఇవ్వకుండా ఉండటానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని.. ఇందిరమ్మ రాజ్యం అని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం నిధులు జమ చేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడ ఆర్బిగార్డెన్ లో మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో 525 మందిని ఇందిరమ్మ ఇళ్లకుఎంపిక చేయగా, 322 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో నియోజకవర్గంలో 1200 ఇల్లు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. మొదటి విడతలోనే నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మించుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏం చేసిందని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులకు ఈ 17 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలు వివరించాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. త్వరలో 2వేల కోట్లతో నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్య పడుద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం నిధులు జమ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో
ఆర్డీవో రాజేంద్ర గౌడ్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, డి ఈ జగ్గురాం, మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య, రాయల రాము,
గుర్రం శ్రీను, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్,దూండేటి వీరారెడ్డి, లచ్చిరెడ్డి, వడ్డె రామారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, జక్కంపూడి కిషోర్, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, యూత్ మండల అధ్యక్షుడు వారాల అజయ్, అంజయ్య, ఎర్రి కృష్ణారావు, బుజ్జిబాబు, ఎక్కిరాల నాగేశ్వరరావు, బండి బాలశారి, మస్కట్ల బాబు,తల్లాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎస్కే జమాల్,లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో బిజెపి శ్రేణుల తిరంగా ర్యాలీ




జ్యోతి నగర్






ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాకిస్తాన్ పై దాడి అనంతరం బిజెపి చేస్తున్న తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి గోదావరిఖనిలో బిజెపి నాయకులు కార్యకర్తలు తిరంగా ర్యాలీ నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు కే సంజీవరెడ్డి సీనియర్ నాయకుడు కాసిపేట లింగయ్య రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగింది. గోదావరిఖని చౌరస్తాలో ప్రారంభమైన ఈ ర్యాలీ లక్ష్మీ నగర్ ప్రాంతంలో తిరుగుతూ జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి లింగయ్య సంధ్యారాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నంతకాలం భారతదేశం ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్రిస్తారని అన్నారు. ఉగ్రవాదులు చేసిన పెహల్గా దాడికి ప్రతిస్పందనగా పాకిస్థాన్పై చేసిన యుద్ధం అభినందనీయమని అన్నారు భారత దేశ సైనికులను చూసి తమ గర్వపడుతున్నామని చెప్పారు. దేశ సైనికులు చేసిన పోరాటం దేశమంతా అభినందించిందని అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు దేశాన్ని మరింత ముందుకు తీసుకుపోయేలా ఉన్నాయని చెప్పారు. ఈ ర్యాలీలో బిజెపి నాయకులు బల్మూరి వనిత అమరేందర్రావు మెరుగు హనుమంతు గౌడ్ కోమళ్ల మహేష్ పిడుగు కృష్ణ జి భూమయ్య ఎం సతీష్ ఎస్ అపర్ణ కే రమేష్ ఎం నరేష్ ఐత పవన్ ఆకుల శశి ఊగిరిరాజు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీ ఏ కమీషనర్ పి. వి కి టియుడబ్ల్యుజె (ఐజెయు) అభినందనలు...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)
రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సినియర్ జర్నలిస్ట్ ,ఖమ్మం నగర వాసి పి వి శ్రీనివాస్ రావు కు టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటి అభినందనలు తెలిపింది. కమీషనర్ గా నియమితులైన అనంతరం తొలిసారిగా జిల్లాకు చేరుకున్న ఆయణ్ణి శనివారం పి. వి మిత్ర బ్రందం ఆధ్వర్యంలో స్దానిక ఐ ఎం ఏ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ ,
రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారీ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్ ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,యూనియన్ జిల్లా కోశాధికారి జనతా శివ,జనార్ధనాచారి,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ,ఏలూరి వేణుగోపాల్ రావు, కొత్తూరి రమేశ్,నారాయణ రావు ,మామిడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ రాజ్యంగ పరమైన సమాచార హక్కు చట్టం కమీషనర్ గా జర్నలిస్టుగా అవకాశం దక్కడం జర్నలిస్టు సమాజానికి ఎంతో గర్వకారణమని,గతంలో కూడా సినియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బుద్దా మురళీ లు అవకాశం దక్కిందన్నారు. సమాచార శాఖ హక్కు చట్టంకు గత కొంత కాలంగా కమీషనర్లు లేక వేలాది ధరఖాస్తులు పేరుకుపోయాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్బంగా సూచించారు.

## 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథని లో శిక్షణ

...... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మే 26న 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల నిజ నిరూపణ పత్రాల తనిఖీ

పెద్దపల్లి ప్రతినిధి , మే-24 అక్షరం న్యూస్



పెద్దపెల్లి జిల్లాలో మొదటి విడత కింద 125 మంది ప్రైవేటు లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 224 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఉన్నారని, మొదటి విడతగా 125 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
అభ్యర్థులు మే 26 సోమవారం నాడు ఉదయం 10 గంటలకు తమ యొక్క నిజ నిరూపణ పత్రాలను తనిఖీ చేయుటకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ మంథని కళాశాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్టిఏ కమిషనర్ పి వీ శ్రీనివాసరావుకు టీజేఎఫ్ ఘన సన్మానం ..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)

సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్
పివీ శ్రీనివాసరావు ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు.

ఖమ్మం వాసి పివీ శ్రీనివాసరావుకు ఆర్టిఏ సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆయనను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేసిన పివీ శ్రీనివాసరావు మన ఖమ్మం వాసి కావడం సంతోషదాయకమని, విద్యార్థి దశ నుంచి అలుపెరగని పోరాటాలు నిర్వహించి అసంచలమైన దృఢ సంకల్పంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందరి మన్ననాలు పొందినపివీ శ్రీనివాసరావుకు ఆర్టిఐ కమిషనర్ గా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.
ఆయన పైన కష్టానికి తగిన ఫలితం లభించినట్లు అయిందని, ప్రజల శ్రేయస్సు కోసం మరింత వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు మందులో ఉపేందర్, వనం నాగయ్య, టీఎస్ చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు , నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిషా అశోక్, కెమెరామెన్ అసోసియేషన్



అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు రామారావు, పోన్నేబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, మూల జీవన్ రెడ్డి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, మందుల వెంకటేశ్వర్లు, యాదగిరి, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు, నరేష్, మోహన్,పి. వి. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 24/ తల్లాడ (అక్షరంన్యూస్)
తల్లాడ మండల పరిధిలోని ఆర్.బి గార్డెన్స్ లో నూతనకల్ గ్రామం నుంచి 21 మందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పట్టాలను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలోలబ్ధిదారులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరిపట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేశుల రవి, కళ్యాణపు వెంకటయ్య, చెడే వెంకన్న, వీరబాబు ముదిరాజ్,వరికోళ్ల వంశీ, తోట శ్రీకాంత్,. తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత..!

జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) 23: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చిన్ననాటి
స్నేహితులు చేయూత అందించారు. మండలంలోని మండెలగూడెంకు చెందిన లింగబోయిన భాస్కర్(40) రోజువారి పనుల నిమిత్తం వెళ్లే క్రమంలో ఆలేరు వద్ద రోడ్డు ప్రమాదంలో ఏప్రిల్ 2వ తేదీన దుర్మరణం చెందాడు. ఆయనకు భార్య, పిల్లలు అశ్విని, సర్వేషులు ఉన్నారు. పిల్లల ఆర్థిక భవిష్యత్తు కోసం పదవ తరగతి (2000-2001) బ్యాచ్ స్నేహితులు కలిసి లక్ష రూపాయలు అశ్విని పేరిట పోస్టాఫీసులో ఐదు సంవత్సరాలు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. పాసుబుక్ బాండ్ పేపర్స్ పేపర్స్ ను వారు మండెలగూడెం చేరుకొని వారి కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించేందుకు చొరవ తీసుకున్న కర్ల కృష్ణవేణిని అభినందించారు. కార్యక్రమంలో స్నేహితులు పెర్ష కనకరాజు, చంద్రమౌళి, హరిప్రసాద్, కుమార్, ప్రవీణ్ కుమార్, ఉమారాణి, రమాదేవి. వంగ రాజు, యాదవరెడ్డి, కొంగరి కృష్ణ, భవాని, స్వామి, కనకయ్య, రాజశేఖర్, రేవతి, రాజకుమార్, ఝాన్సిరాణి, లలిత, గోపి తదితరులు పాల్గొన్నారు. ఔదార్యం చాటిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు



# రక్తదానానికి యువత ముందుకు రావాలి

## మెగా రక్తదాన శిబిరం అభినందనీయం

అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్: బి. చైతన్య

కామారెడ్డి జిల్లా/కామారెడ్డి-ఎల్లారెడ్డి/మే 24/అక్షరం న్యూస్:తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కా పాడడం కోసం మే 26న కామారెడ్డి రక్తదా తల సమూహంలయన్స్ క్లబ్ ఆఫ్ వివేకా నందఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవి ఎఫ్) ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ కా మారెడ్డి లో నిర్వహించనున్న మెగా రక్తదా న శిబిరానికి సంబంధించిన కరపత్రాలను అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి. చైతన్య చేతుల మీదుగా శనివారం విడు దలచేశారుఈసందర్భంగాఆమె మాట్లాడు తూరక్తదానానికి యువత ముందుకు రా వాలని రక్తదానం ప్రాణదానంతో సమానమ ని అన్నారుతెలంగాణ వ్యాప్తంగా10 వేల మంది తలసేమియా చిన్నారులు ఉండడం చాలా బాధాకరమనివారి ప్రాణాలను కాపా డడానికి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు రక్తదానం చే స్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాన్నిస్టీల్ వా టర్ బాటిల్ ను ఆదిత్య హాస్పిటల్ వారి స హకారంతో అందజేయడం జరుగుతుందని నిర్వాహకులుతెలిపారు రక్తదానములో పా ల్గొనేవారు 9492874006 నెంబర్ కు సం ప్రదించాలని అన్నారుఈ కార్యక్రమంలో ఐ విఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు చి లువేరు మారుతి కామారెడ్డి



రక్తదాతల స మూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్ ఉపా ధ్యక్షుడు పర్శ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**జనగామ జిల్లా/రఘునాద పల్లి/(అక్షరం న్యూస్)మే24:**
విద్యార్థులను ఉన్నత%శీ%గా తీర్చిదిద్ది, నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు కావాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మండలంలో ని నిడిగొండసిజెఐటి లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాని ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తరగతుల నిర్వహణను పరిశీలించి మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి జీవితాలను బాగుచేసే సువర్ణవకాశం టీచర్లకు లభించిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో సైతం ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యా నైపుణ్యం అందించగలిగితే వారు సూపర్‌పవర్‌గా ఎదుగుతారని అన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీని కోసం నాణ్యమైనవిద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆలోచనలోనుంచి మరో మార్గదర్శకం: బయోచార్

### జిల్లాలో బయోచార్‌తో ముందుకు వెళ్లాలని ఆకాంక్ష

**భద్రాద్రి కొత్తగూడెం మే 24 అక్షరం న్యూస్)**
తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్" అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు.
ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్టులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు. దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు. బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో..
బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది. కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను ఈ విధంగా వివరించారు:
మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే



పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.

# భారీగా నిషేధిత గంజాయిని పట్టుకున్న జిల్లా పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం మే 24 అక్షరం న్యూస్)**
వాహన తనిఖీలలో మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ సమీపంలో గల ఏసిఏ సులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఎస్కార్ట్ గా వస్తున్న కారు నెంబర్ హెచ్ ఆర్ 05 బికే6032 మరియు హెచ్ ఆర్ 63ఈ7315 అను నంబరు గల ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేధిత గంజాయిని గుర్తించారు. సుమారుగా 3,49,00,000/- రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐషర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన,కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి ఆ రవాణాకు ఉపయోగించిన ఐచర్, కారు ను, 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం, కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఈ గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఈ గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఆరుగురు వ్యక్తుల వివరాలు ఏ1) సందీప్ కుమార్ అలియాస్ రింకు తండ్రి బల్వీర్ సింగ్, 35 సం,, కశ్యప్, వృత్తి డ్రైవర్ గ్రామం జెగ్నకేర,కురుక్నేత్ర జిల్లా, ఏ2). లక్విందర్ తండ్రి పప్పు, 21 సం,, చిర్నర్ (హరిజన్), వృత్తి : ఐచెర్ క్లీనర్, గ్రామం సప్లి గాడి (వి), కౌతాన్ జిల్లా, ఏ3).అమర్ నాథ్ కుమార్ అలియాస్ అమర్ నాథ్ తండ్రి సంశేరు సింగ్, 26 సం,, వృత్తి: ఎలక్ట్రీషియన్ గ్రామం కురుక్షేత్ర జిల్లా, ఏ4).పవన్ కుమార్ తండ్రి అశోక్ కుమార్, 34 సం,, శర్మ, వృత్తి: కారు డ్రైవర్ గ్రామం పానిపట్ జిల్లా, ఏ5).రాజ్ కుమార్ అలియాస్ వినోద్ తండ్రి దిల్ రామ్, 33 సం,, వృత్తి రాడ్ బెండింగ్ వర్కర్, గ్రామం జోగ్నకేర, కురుక్నేత్ర జిల్లా, ఏ6). కృషన్ కుమార్ అలియాస్ కాలే తండ్రి జిలే సింగ్, 35 సం,, వృత్తి: కారు డ్రైవర్ గ్రామం గోహన, సోనిపత్ జిల్లా, అమ్మిన వ్యక్తి వివరాలు
ఏ7) హరి ఖారా, ఏ8) ప్రిన్స్ కుమార్ గ్రామం హర్యానా రాష్ట్రానికి చెందిన వారు గా గుర్తించారు. శనివారం పట్టుబడిన ఆరుగురు నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్, ఎస్సై ఏ.రాజేందర్, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.



# మహిళల చేతిలో మొక్కల సంరక్షణ..

చింతా వేణు, మున్సిపల్ కమీషనర్






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24/ వైరా (అక్షరంన్యూస్)**

అమృత్ 2.0 లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ లో కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘము వైరా పరిధిలో సోమవరం నల్ల చెరువు కట్ట ప్రక్కన మొక్కలు నాటి వాటిని 2 సంవత్సరాల వరకు పర్యవేక్షణ, సంరక్షణ చేయుపనులను డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు కేటాయించి వారికీ పనులు అప్పచెప్పడము జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ చింతా వేణు తెలిపారు,
ఈ సందర్భంగా సోమవరం నల్ల చెరువు ప్రాంతంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలననుసరించి మహిళా సంఘసభ్యులకు ఇక నుండి మొక్కలు పెంచి సంరక్షణ చేయుటకు గాను ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమమును ఏర్పాటు చేశారు అన్నారు. దీనిద్వారా మహిళలకు ఉపాధి కల్పనతో పాటు పట్టణంలో పచ్చదనం పెంపు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళ సంఘము సభ్యులకు చెట్లు పెంపకం నకు సంబంధించిన స్థల పరిశీలన చేయుట జరిగింది. అనంతరం మొక్కలు ఎలా పెంచాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీమాన్య , మెప్మా డిఎంసి సుజాత , మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు , ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ వెంకటరావు , డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ




**ఖమ్మం జిల్లా మే 24 (అక్షరం న్యూస్)**

గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్, హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.00 గంటల వరకు జవాబు పత్రాలను, ఉదయం 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.జూన్ 3 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలని సిసిఎల్ఏ అన్నారు. ప్రతి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి నాయబ్ తహశీల్దార్లు నేతృత్వం వహిస్తారన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి జిల్లాలో ఇప్పటికే ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 253 మంది గ్రామ పాలన అధికారుల పరీక్షకు హాజరవనున్నట్లు, ఎస్బిఐటి లో పరీక్షా కేంద్రం ఏర్పాటుచేసి, అన్ని సౌకర్యాల కల్పన చేసినట్లు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి ని నోడల్ అధికారిగా నియమించామన్నారు. పరీక్ష సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఏవో అరుణ, అధికారులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు...

### కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఏ ఆర్ అక్బర్ శ్రీరాముల అమరేందర్ చిటిమెల్లి రంజిత్ గుప్తా నేమూరి భూమయ్య ఎంబేరి నాగభూషణ్ పెండెం రమేష్ చిట్యాల లక్ష్మీనారాయణ చేపూరి కృష్ణారెడ్డి పడాల లచ్చన్న డాక్టర్ రమేష్ ముల్క ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ
# సజావుగా పూర్తి చేయాలి
### అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్, రాఘవ పూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 24 అక్షరం న్యూస్**

పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రాఘవ పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలి
### అదనపు కలెక్టర్ డి.వేణు

**గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే-24 అక్షరం న్యూస్**

గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి జూన్ 25న ఆదివారం నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 80 మంది అభ్యర్థులు హాజరవుతారని, పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పా చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు . పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి కన్వీనర్ జేఎన్టీయూ కు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు గంట మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులుపపాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలో సింగరేణి సెక్యూరిటీ మరియు సిబ్బంది సేవలు శాబాష్..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24/ వైరా ( అక్షరంన్యూస్)**

వైరాలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చోరవతో సింగరేణి సహకారంతో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి జిఎం సాల్మన్ రాజు పరివేక్షణలో ఆయన సూచనల మేరకు సింగరేణి సెక్యూరిటీ మరియు సిబ్బంది అందించిన సేవలు అమోహం.జాబ్ మేళాకొచ్చిన యువతకు పలు సూచనలు చేస్తూ వారికి సహకరిస్తూ ఓపికతో విధులు నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి నిరుద్యోగ యువత అభినందనలు తెలిపారు. వీరికి సహకార తోడ్పాటు అందించిన జిఎం సాల్మన్ రాజును వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మరియు జూనియర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్లర్క్ మోహన్ రెడ్డి, సిబ్బంది అనుకరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలు అందడానికి మండల న్యాయ సేవా సమితిని సంప్రదించండి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉచిత న్యాయ సేవలు అందుకోవడానికి పేద ప్రజలు మండల న్యాయ సేవ సమితిని సంప్రదించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ , డిస్ట్రిక్ట్ %డ% అడిషనల్ సెషన్స్ జడ్జి టి. శ్రీనివాస రావు సూచించారు. మండల న్యాయ సేవ సమితి ఆద్వర్యంలో శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ వరకట్న దురాచారం రూపుమాపడానికి , భ్రూణ హత్యలు అరికట్టడానికి , అవినీతి నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తప్పు దారిలో పోకుండా ఉండేందుకు వారిలో జ్ఞానం పెంపొందడానికి విద్యా బుద్దులు నేర్పించాలని అన్నారు. క్షణికావేశంలోనే ఎక్కువ శాతం నేరాలు జరుగుతున్నాయని అన్నారు. నేరాలు జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ భావోద్వేగాలను , ఆవేశాలను నియంత్రించుకోవాలని అన్నారు. ఆలోచన అనేది మనిషికి దేవుడిచ్చిన వరమని అన్నారు. మంచి ఆలోచనలతో క్రమశిక్షణ, నీతి , నిజాయితీతో సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. సంపాదించిన ఆస్తులు శాశ్వతం కావని సంపాదించుకున్న పేరు మాత్రమే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అలెగ్జాండర్ , ఆల్ఫ్రెడ్ నోబెల్ ఉదంతాలు నిరూపించాయని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అనుకొని సాధ్యమైన%శ%త వరకు అవసరం ఉన్న వారికి , ఆపదలో ఉన్న వారికి సహాయం అందించాలని అన్నారు. అలాగే సమాజ హితం కోసం అవసరమైన పక్షంలో ఎక్కువ సమయం కేటాయించి సిబ్బంది పని చేయాలని అన్నారు . ఎక్కువ సంఖ్యలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు తాను లీవులు ఎక్కువగా వాడుకోవడం లేదని అన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు అందించిన సేవలను ప్రశంసించారు. న్యాయవాది జీవన్ గ్లోరీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ వాడుతున్న పిల్లలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలని అన్నారు.ఈ సదస్సులో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , న్యాయవాదులు గుడికందుల భూమయ్య ,గోలి తిరుపతి రావు , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిసి మేలు కోలుపు రథ యాత్ర

**42% రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలి.**

**బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి.**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ మేలు కోలుపు రథ యాత్ర శనివారం గోదావరిఖని కేంద్రానికిచేరుకున్నది. జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినదించారు.పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గోదావరిఖని చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. పూలే, అంబేద్కర్, కొండ లక్ష్మణ్ బాపూజీ, అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.ఈ యాత్రకు స్థానిక బీసీ నాయకులు గట్ల రమేష్, మాజీ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, సింగరేణి బీసీ కార్మిక సంఘం నాయకులు నవీన్, కోటేశ్వర రావు తదితరులు స్వాగతం పలుకగా వద్దేపల్లి మనోహర్అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చిందం సునీత, నాయకులు బండ నిఖిల్ వద్దేపల్లి మనోహర్, గుమ్మాల శ్రీనివాస్, జక్కని శ్రీకాంత్, అశోక్ స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురు వెంకన్నకు సన్మానం

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-24(అక్షరం న్యూస్)**

కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు వెంకన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారిని ముస్తాబాద్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ ఆధ్వర్యంలో శాలువా తో సత్కారించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాధ నరేష్ మాట్లాడుతూ ఆత్మీయులు చిగురు వెంకన్న గ అంచలు అంచలుగా ఉన్నత పదవులు పొంది ప్రజల పక్షాన ప్రజా సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేసి ప్రజలతో మమేకమై ప్రజలందరికీ ఒకరిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీకోడ్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు రాజు యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు కూడా గూడ బాలేశ్వర్ రెడ్డి కొండాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు గంధం అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు కదిలిన కార్పొరేషన్ యంత్రాంగం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ లు నిండిపోయి డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై వస్తున్నాయని శుక్రవారం రోజున కార్పొరేషన్ ఇంచార్జి అరుణ శ్రీ ని కలిసి మడిపెల్లి మల్లేష్ఇందిరమ్మ కాలనీ ప్రజల సమస్యలు తెలపగానేఅరుణ శ్రీ వెంటనే స్పందించి శనివారం రోజున అధికారులను ఇందిరమ్మ కాలనికి పంపించారు. కార్పొరేషన్ అధికారులతో పాటు డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ ప్రతి గల్లీలోని డ్రైనేజీల పరిస్థితి వివరించారు. కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రెండవ డివిజన్ ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి ప్రదాత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్కి, డివిజన్ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.డ్రైనేజీ సమస్య తెలుపగానే స్పందించి అధికారులను ఇందిరమ్మ కాలనీకి పంపించినఅడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి, కార్పొరేషన్ అధికారులకు మరియు రెండవ డివిజన్ అభివృద్ధి కోసం అనునిత్యం అలుపెరుగని కృషి చేస్తున్న రెండోవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నకు డివిజన్ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రెండోవ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ తెలిపారు .





# జూన్ 30లోగా ఇంటి పన్ను చెల్లించండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ( 2025-26 ) సంబంధించిన ఆస్తి పన్ను పెనాల్టీ లేకుండా చెల్లించడానికి జూన్ 30, 2025 వరకు మాత్రమే గడువు ఉన్నందున పన్నుచెల్లింపుదారులు త్వరపడాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఇంటింటికీ ఆస్తి పన్నుల డిమాండ్ నోటీసుల పంపిణీ ప్రక్రియ మరో మూడు రోజుల్లో ముగియనుందని అన్నారు. డిమాండ్ నోటీస్ రాకున్నప్పటికీ ఆన్ లైన్ లో లేదా నగర పాలక సంస్థ కార్యాలయ కౌంటర్ లో లేదా ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో లేదా , ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారుల వద్ద పన్ను చెల్లించవచ్చని తెలిపారు. జూన్ 30, 2025 తరువాత ప్రతినెలా ఆస్తి పన్ను మొత్తం పై రెండు శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ , ప్రభుత్వేతర ఆస్తులు 51,014 ఉండగా 15, 176 ఆస్తులకు సంబంధించి పన్ను ఇప్పటివరకు చెల్లించారని తెలిపారు. మిగిలిన 35, 838 పన్ను చెల్లింపుదారులు కూడా వెంటనే ఆస్తి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# జాబ్ మేళాలో మంచినీరు అందించిన లయన్స్ క్లబ్బులు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళాకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు అధికారులకు మంచినీటి బాటిల్స్ మంచినీటిని అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ 5వేలకు మందికి సరిపోను మంచినీరు అందించడం మంచి సేవా కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్బులను కొనియాడారు అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ క్లబ్బుల సభ్యులు మంచినీటి కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్న ప్రారంభించి బాటిల్స్ ను జాబ్ మేళాకు వచ్చిన వారికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర హస్త కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ వైరా సొసైటీ అధ్యక్షులు బోర్ర రాజశేఖర్ వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ క్లబ్ సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు గంగవరపు కిషన్ వైరా క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు ఏపూరి రాజారావు గజ్జల కృష్ణమూర్తి పులి కృష్ణార్జునరావ్ గద్వాల రవీందర్ తదితరులు మంచినీటిని అందించారు.

# నిరుపేద వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేసిన వైరా డాక్టర్లు..

**డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఉంద్రు శ్యాంబాబులకు కృతజ్ఞతలు తెలిపిన నిరుపేదలు..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 24/ వైరా (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన 10 పదిమంది నిరుపేద వృద్ధులకు శుక్రవారం వైరా లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించారు. వెనకబడిన వర్గాలకు వైరా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో వైరా కంటి ఆసుపత్రిలో దమ్మపేట మండలానికి చెందిన పదిమంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా వారు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణకు, జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ కంటి

# గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు -గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై**

**సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**
**పెద్దపల్లి, ప్రతినిధి మే-24: అక్షరం న్యూస్**
గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి జూన్ 25న ఆదివారం నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవుతారని, పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు . పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి కన్వీనర్ జేఎస్టీయూ కు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు గంట మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల హెచ్.

# పలు కుటుంబాలకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరామర్శ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: నగరంలో పలు కుటుంబాలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం పరామర్శించారు. శ్రీనివాస నగర్ కు చెందిన చింతల శ్రీనివాస్ రావు, దండ్యాల పద్మావతి, మట్టిపల్లి వెంకన్న నివాసాలకు వెళ్లి.. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి.. నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ దొడ్డా నగేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, దీపక్ చౌదరి, కోసూరి ప్రసాద్, రాయపూడి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో వైరా మున్సిపాలిటీ..

**ఉపాధి పనులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు...**
**వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి...**
**సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి...**
**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సిపిఐ(ఎం) వినతి.**
**వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతాను..**
**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం శనివారం వైరాలో జరిగిన జాబ్ మేళాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వైరా నియోజకవర్గ కేంద్రంలోని మౌలికమైన సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించాలని, ఏన్కూర్ మండలంలో సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు పెండింగులో ఉన్న నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 2018 ఆగస్టు 2న సోమవారం మేజర్ గ్రామ పంచాయతీలో ఐదు గ్రామాలను విలీనం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీని ఏర్పాటు చేసి నేటికీ ఆరు సంవత్సరాల తొమ్మిది నెలల 22 రోజులు కావస్తుందని, నాటి నుండి నేటి వరకు వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఉపాధి పనులు లేక గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోయారని, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. అదేవిధంగా మధిర రోడ్డులో ఇందిరమ్మ కాలనీకి కరకట్ట నిర్మాణం చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో మిడిల్ కరెంట్ పోల్స్ వేయాలని, హనుమాన్ బజార్, బీసీ కాలనీ స్మశాన వాటిక రోడ్డు ఏర్పాటు చేయాలని, పల్లిపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శాశ్వత డ్రైనేజీ నిర్మాణం చేయాలని, వైరా రింగ్ రోడ్డు నుండి కొత్తగూడెం రోడ్డు ఐ.బి కాల్వ వరకు ఇరుప్రక్కలా డ్రైనేజీ నిర్మించాలని, వైరా రింగ్ రోడ్డు నుండి మధిర రోడ్డుకు ఐ.బి కాల్వ వరకు ఇరుప్రక్కలా డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని, దళితులు ఎక్కువగా ఉన్న వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, అసంపూర్తిగా ఉన్న షాదీఖానా, గిరిజన భవనంలను నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న వెజ్ మార్కెట్ పనులు ప్రారంభించాలని వైరా నియోజకవర్గ కేంద్రంలోని పలు రకాల సమస్యలను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వివరించారు. ప్రత్యేక నిధులను మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని, ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని, ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేకంగా అదనపు నిధులు మంజూరు చేపించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు రైతులు బాణోత్ రవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలి....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
**నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..**
**రఘునాథపాలెం మండలంలో పర్యటించి మైనర్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
చేపట్టిన అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వం రావు అన్నారు.శనివారం మంత్రి, రఘునాథ పాలెం మండలం కోటపాడు గ్రామంలో ఎస్సి కాలనీ నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఎఫ్.డి.ఆర్. నిధులు 99 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోయచలక కమలాపురం రహదారిపై చేపట్టిన మైనర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి కోటపాడు గ్రామంలో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్, మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఉంటున్న పేద ప్రజలకు మొదటి దశలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# శివా లక్ష్మీ తాయారమ్మ కి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 /తల్లాడ (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు మాతృమూర్తి లక్ష్మీ తాయారమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం వారి స్వగ్రామం అయినా బేతుపల్లి గ్రామంలో లక్ష్మీ తాయారమ్మ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి హాజరై లక్ష్మీ తాయారమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన..

**అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
సుజాతనగర్ గ్రామంలో శనివారం తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్, చంద్రుగొండ మండల జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ వీరాపురం రామలక్ష్మణ్ రావు తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఇటీవల మరణించారని తెలుసుకుని వారి నివాసంలో వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రామలక్ష్మణ్ రావు కుటుంబాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూరేటి నరేష్ తదితరులు ఉన్నారు.

# తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తుల సంక్షేమం

**కొరకు రక్తదాన శిబిరములు రెగ్యులరుగా నిర్వహిస్తాం..**
**- శ్రీ వి.శివ నాయక్ భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్,**
**- భద్రాచలం శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్**






**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా 24 (అక్షరంన్యూస్)**
భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ నందు గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేడు పోలీస్ డిపార్టుమెంట్ చే నిర్వహించబడుతున్న రక్తదాన శిబిరమును వి.శివ నాయక్ భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంయుక్తంగా ప్రారంభించారు. తదుపరి శ్రీ వి. శివ నాయక్ మరియు శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్ వారు ఈ శిబిరంలో రక్తదానం చేశారు.వారిని రెడ్ క్రాస్ సభ్యులు మరియు న్యాయవాదులు అభినందించారు.ఈ సందర్భంగా శ్రీ వి. శివ నాయక్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి ఎక్కువగా ఉన్నదని తెలిసి ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడుతున్నదని, జ్యూడిషియల్ డిపార్టుమెంట్ రక్తదాన శిబిరములను క్రమ పద్ధతిలో మున్ముందు కూడా నిర్వహించుటకు తోడ్పడుతుందని తెలిపారు.తదుపరి శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి పుట్టుకతో సంక్రమిస్తుందని, రోగులకు ప్రతి 30 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుందని, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, మున్ముందు రెగ్యులర్గా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని, ఇందుకు పోలీస్ డిపార్టుమెంట్ సహకరిస్తుందని తెలుపుతూ యువత, పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు. వారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఐఆర్ సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ కు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని, దీని వలన వ్యాధి గ్రస్తులకు ఉచితంగా రూ.4000/- విలువైన మందులు, రవాణా మరియు పౌష్టికాహారం అందింపబడునని తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు, జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, డా.ఏ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, డా. రామక్రిష్ణ, న్యాయవాది మాదిరెడ్డి రమణారావు, తిప్పన సిద్దులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఎ.జగదీష్, పల్లంటి దేశప్ప, జి.ఎస్.శంకర్రావు, బి. వెంకటరెడ్డి, డా.వై. భాను ప్రసాద్, అలీంఖాన్, బి.వి. రమణారెడ్డి, ఆదినారాయణ, న్యాయవాదులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వసుంధర విజ్ఞాన వికాస మండలి సేవ పురస్కారానికి ఎంపికైన ప్రభంజన్ రెడ్డి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**

గత మూడు దశాబ్దాలుగా అయ్యప్ప సేవాసం సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన రానాపురంకు చెందిన బయ్యపు ప్రభంజన్ రెడ్డిని వసుంధర విజ్ఞాన వికాస మండలి సేవ పురస్కారానికి ఎంపిక చేసింది. జూన్ 10న హైదరాబాదులో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు అందజేస్తారు.జూన్ నెల 10వ తేదీ హైదరాబాద్ రవీంద్ర భారతిలో వసుంధర విజ్ఞాన వికాసం మండలి సామాజిక చైతన్య వేదిక ప్రత్యేక వార్షికోత్సవ సభలో వివిధ రంగాలకు చెందిన వారిని వారి సేవలను గుర్తించి సత్కరించే కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు గత మూడు దశాబ్దాలుగా అయ్యప్ప మాలధారణ అయ్యప్ప స్వామి టెంపుల్ అధ్యక్షులుగా చాలామంది భక్తులకు సౌకర్యాలను కల్పిస్తూ. భక్తులు సేవలు అందిస్తూ గుడికి సేవలు అందిస్తున్న సన్మార్గంలో నడిచే . భక్తి రసం వైపు మంచి సమాజం నిర్మాణం కోసం కృషి చేస్తున్న ప్రభంజన్ రెడ్డి ని గుర్తించి వసుంధర విజ్ఞాన వికాసమండలి జూరి కమిటీఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

## నేడు ఎన్ టి పి సి కృష్ణానగర్ లో ఉచిత వైద్య శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి కృష్ణ నగర్ లోని శ్రీ రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో ఈ నెల 25న మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భరత్ టీం ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నదని ఫౌండేషన్ చైర్మన్ భరత్ గౌడ్ తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ కి చెందిన వైద్యులు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు మాత్రమే ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలి.సీఐ శ్రీనివాస్...



**హుస్నాబాద్/సిద్దిపేట మే24(అక్షరం న్యూస్)**

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున మండల వ్యవసాయ అధికారి శ్రేయ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు.రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలి.కుల్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. ఫర్టిలైజర్ షాప్ లోని స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు.రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలుఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.ఈతనిఖీలలో హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, ప్రొబిషనరీ ఎస్ఐ నవీన్, మండల వ్యవసాయ అధికారి శ్రేయ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేద యువత అందరికీ రాజీవ్ యువవికాసం రుణాలు అందించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి.



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-24(అక్షరం న్యూస్)**

రాజీవ్ యువ వికాసం పథకానికి రేవంత్ రెడ్డి సర్కార్ అనేక షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని, దరఖాస్తుదారులకు ఎటువంటి షరతులు లేకుండా రాజీవ్ యువవికాసం సబ్సిడీ రుణాలను ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ముస్తాబాద్ లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకానికి రు. 16 లక్షల 25 వేల 441 మంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం 6 వేల 250 కోట్లను కేటాయిస్తున్నామని, 5 లక్షల మందికి పథకం వర్తిపజేస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చెప్పారని, లబ్ధిదారులు 16 లక్షల పైన మంది ఉన్నందున ప్రభుత్వము 15 వేల కోట్లు కేటాయించి దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుపేద యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిచేకూరే విధంగా చూడాలని ప్రభుత్వం ను కోరారు, కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎవరి ప్రమేయం లేకుండా అధికారులే పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని, గ్రామీణ స్థాయిలో కొందరు పథకం ఇప్పిస్తాని చేతివాటం చూపించే అవకాశం ఉందని, అలాంటివి జరిగితే సహించేది లేదని,అన్నారు ఎంపిక ప్రక్రియలో బ్యాంకర్ల జోక్యం అతిగా లేకుండా చూడాలని, అధికారులే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యువ వికాసం పథకంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశం ఇస్తామని బహిర్గతంగా చెప్పడం చాలా సిగ్గుచేటని, ప్రభుత్వ సొమ్మును అధికార పార్టీ కార్యకర్తలకు అక్రమంగా ఇవ్వాలని చూస్తే సహించేది లేదని, ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగిన, అనర్హులను పథకంలో చేర్చిన దరఖాస్తుదారుల పక్షాన ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, సంతోష్, రమేష్, శ్రీనివాస్, రాజు, భాను, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా యువతకు ఉపాధి కల్పన చర్యలు..

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు 80 కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ..**

**100 కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించే రాజీవ్ కెనాల్ పూర్తి చేసాం..**


**9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం..**

**వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం..**









**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 వైరా (అక్షరంన్యూస్)**

యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.5 వేలకు పైగా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి ఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని , యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని, ప్రతి నిమిషం విలువైనదని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు.

యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు. వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాలలో ఉన్న నాగార్జున సాగర్ కాల్వ, వైరా చెరువు, ఇతర చెరువులకు సమృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కేనాల్ ను 100 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు.వైరా చెరువు కాల్వల పునరుద్ధరణ కోసం 44 కోట్లు మంజూరు చేశామని అన్నారు. చిన్న నీటి బొట్టు వదలకుండా రైతుల పొలాలకు సాగునీరు మళ్లించేలా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు దాదాపు 21 వేల కోట్లతో 2 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని, రైతు భరోసా క్రింద 18 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టామని అన్నారు. పంట భీమా అమలు చర్యలు తీసుకుంటున్నామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అమలు చేస్తున్నామని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు 12 వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించామని, ఈ పథకం క్రింద 2 లక్షల 10 వేల ఎకరాల భూములలో బోర్లు, సోలార్ మోటార్, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరమే 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 మంజూరు చేస్తామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నదని తెలిపారు.నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేశామని అన్నారు. కార్యక్రమంలో లివైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూలి గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్ మేళా కు దాదాపు 8 వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని, దాదాపు 5 వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళా లో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు.

మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికయిన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్ లను డిప్యూటీ సీఎం అందజేశారు.ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడుతున్న గడ్డం వివేక్ కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**- ఐ ఎన్ టి యు సి నాయకులు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఎంపీ గడ్డం వంశి కుటుంబ అన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని శనివారం స్థానిక గోదావరిఖని లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య మరియు వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి దాస్, డిమాండ్ చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయ చక్రం తిప్పినట్లు చెప్పుకునే గడ్డం కుటుంబం, పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తూ కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీకి హాని కలిగించే విధంగా వ్యవహరిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు.ఒకవైపు అజాత శత్రువుగా పేరుగాంచిన, గొప్ప ప్రజానేత అయిన మా మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం గడ్డం కుటుంబం రాజకీయ పతనానికి నిదర్శనమని ఐఎన్టియుసి నేతలు అభిప్రాయపడ్డారు. తమ రాజకీయ జీవితాన్ని పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి అంకితమిచ్చిన శ్రీధర్ బాబు , కులాలు, వర్గాలతో సంబంధం లేకుండా అనేక మంది యువతకు నాయకత్వాన్ని అందిస్తూ గ్రామస్థాయి నుంచి పట్టణ అభివృద్ధి వరకు అనేక ఘన విజయాలను సాధించారు. ఈ విషయం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు తెలుసు అని అన్నారు .ఇటీవల ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ మల్లికార్జున్ ఖర్గే తీసుకున్న ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన సమయంలో, పార్టీకి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన వారు పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరం. దీనివల్ల పార్టీకి అపఖ్యాతి వస్తున్నదని వారిని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.గతంలో అనేక పార్టీలు మార్చిన గడ్డం కుటుంబంపై ప్రస్తుతం తమ పార్టీ కార్యకర్తలకే నమ్మకం లేకుండా పోయింది. "ఇంకా ఎప్పుడు పార్టీ మారుతారో?" అన్న అనుమానాలు స్పష్టంగా వ్యక్తమవుతున్నాయని అన్నారు ."పెద్ద పారిశ్రామికవేత్త"లుగా తమను తాము చెప్పుకునే గడ్డం కుటుంబం దేశవ్యాప్తంగా 12 తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నా, వారు ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి పార్లమెంట్ లో ఒక్కటైనా పరిశ్రమ స్థాపించకపోవడం విస్మయకర మని స్థానిక యువతకు ఒక్క ఉద్యోగాన్నైనా కల్పించారా అన్న ప్రశ్నకు సమాధానం చేపాలని డిమాండ్ చేశారు .వాస్తవంగా వారి సంస్థకు పటాంచెరు (తెలంగాణ), అరక్కోనం (తమిళనాడు), పుణే (మహారాష్ట్ర), మిడ్నాపూర్ (పశ్చిమ బెంగాల్), రాయ్ బరేలీ (ఉత్తరప్రదేశ్), సంభల్‌పూర్ (ఛత్తీస్‌గఢ్, ఒడిశా), మిర్యాలగూడ (ఆంధ్రప్రదేశ్), జాజర్ (హర్యానా), తుమకూరు (కర్ణాటక), జైపూర్ (రాజస్థాన్) లాంటి ప్రాంతాల్లో తయారీ



కేంద్రాలున్నప్పటికీ పెద్దపల్లిలో మాత్రం కనీస పరిశ్రమ స్థాపించకపోవడం లో మర్మం ఏంటో ఇక్కడ యువత కి చేపాలని అన్నారు.ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తున్న గడ్డం కుటుంబాన్ని తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, తద్వారా పార్టీ శ్రేణుల్లో ఉన్న నిబద్ధత గల కార్యకర్తల విశ్వాసాన్ని నిలబెట్టాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.లాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలను వాడే ధోరణిని నిరుత్సాహపరిచేలా పార్టీ చర్యలు తీసుకోవాలని కోరారు.ఐ ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సదానందం, రిజినల్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, పోతరవేన సమ్మయ్య ,మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, నాయకులు లాగిశెట్టి ఆంజనేయులు, నయీం, వెంకటేశ్వర్లు, కంకణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి...

### పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-24(అక్షరం న్యూస్)**

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆ పార్టీ శ్రేణుల తో కలిసి పంపిణీ చేశారుబిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మధ్యతరగతి వాళ్లకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోనేందుకే సీఎం సహాయ ని?ధి ఎంతగానో దోహదపడుతోందని అన్నారుఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు మండలానికి దాదాపుగా 22 చెక్కులు వచ్చాయి దీని ద్వారా రు 9 లక్షల 25వేల రూపాయల వరకు పేద మధ్యతరగతి వారు లబ్ధి పొందారు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, ఎన్ ఎస్ యు ఐ మిరిదొడ్డి భాను,గూడూరు, మద్దికుంట బందనకల్,గ్రామ శాఖ అధ్యక్షులు బాబు,దొనుకుల కొండయ్య, తుపాకుల శ్రీనివాస్, మామిండ్ల ఆంజనేయులు యాగండ్ల మల్లేశం మాజీ కోప్షన్ షాదుల్ పాప, తలారి నర్సయ్య,పుల్లూరి రవి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

# మంత్రుల అండతోనే తిరంగ్ యాత్రపై దాడి..

**ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న పోలీసు యంత్రాంగం..**
**దాడి చేసిన వారినొదిలేసి.. పోస్టులు పెట్టినవారిపై కేసులా?**
**మా పార్టీ పుట్టిందే ముస్లిం కోసం అంటూ..**
**జిల్లా మంత్రి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సమాదానం చెప్పాలి..**
**విలేకర్ల సమావేశంలో బిజెపి పరిశీలన కమిటీ డిమాండ్..**
**ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని సూచన..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెడుతూ ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన ఆర్మీ జవన్లాకు మద్ధతుగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతుంటే ఎక్కడా లేని విధంగా ఖమ్మంలో జాతీయవాదాన్ని నిర్మూలించే దిశగా, జాతీయవాదులపై దాడి చేయడం శోచనీయమని, ఇది కేవలం మంత్రుల అండతో జరిగిన దుశ్చర్య అని భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే ముస్లింల కోసం అంటూ జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆ మాట వాస్తవమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన తిరంగ యాత్ర సందర్భంగా ఓ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జాతీయవాదులపై చేసిన దాడి విషయాన్ని పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ కమిటీ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బిజెపి ఖమ్మం జిల్లా లీగల్ అద్వయిజర్ వెంకట్ గుప్తాను వారు పరామర్శించారు. అనంతరం నగరంలోని హెటల్ మనార్వ గ్రాండ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా, లీగల్‌సెల్ అద్వయిజర్ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు మాట్లాడారు. ఖమ్మం గడ్డపై త్రివర్ణ పతాకం ఎగరడం ఇదే తొలిసారి కాదని, దేశం కోసం వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్లకు మద్ధతుగా జరిగిన తిరంగ యాత్రపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్నాయని, క్లిష్టమైన ప్రాంతాల్లోనూ ర్యాలీలను అడ్డుకున్న సంఘటన జరగలేదని, కానీ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన దాడి దేశ భద్రతకు పెను ప్రమాదమన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక మంత్రి గతంలో ముస్లింల కోసమే తమ పార్టీ పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలే జాతీయవాదులపై జరిగిన దాడికి ఆజ్యం పోసిందని విమర్శించారు. ప్రధాన శాఖలకు ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో జాతీయవాదంపై జరిగిన దాడిని ఎందుకు ఖండిరచలేకపోయారని ప్రశ్నించారు. మతవిద్వేశాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేసే మీలాంటి వారి అండ చూసుకొనే జాతీయవాదాన్ని వ్యతిరేకించడంతో పాటు, జాతీయవాదులపై దాడులకు దిగే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తిరంగ యాత్రపై దాడి జరిగితే కనీసం ఖండిరచడానికి కూడా మీకు మనసు రాలేదా? అని స్థానిక మంత్రులను ఉద్దేశించి ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ఫలితం ఏంటి? అని కొందరు చేస్తున్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ "పాకిస్తాన్ ప్రధాని మావల్ల కాదు.. తప్పైందిరో మొర్రో" అని ఒప్పుకుంటున్నప్పటికీ.. అలాంటి వ్యాఖ్యలు చేసే వారికి సోయిలేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. అమెరికా, చైనాలాంటి పెద్ద దేశాలు సైతం యుద్దానికి దిగాల్సిన పరిస్థితి వస్తే భారత్ వద్ద ఉన్న ఆయుధాలను చూసి నోరెళ్లబెడుతున్నాయని స్పష్టం చేశారు. తిరంగ యాత్ర భారతీయ జనతా పార్టీ ర్యాలీ కాదని, దేశ భద్రత కోసం అహర్నిషలూ పోరాడుతున్న జవాన్లకు మద్దతుగా జాతీయవాదులు, మేదావులు కలిసి చేస్తున్న మహోన్నతమైన కార్యక్రమమని వివరించారు. అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు శాఖ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో బిజెపి శ్రేణులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 25న జిల్లాలో మహిళల నేతృత్వంలో సిందూర్ యాత్ర జరగబోతుందని, ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా అధికారులతో పాటు, సిందూరాన్ని కోల్పోయిన మహిళలకు మద్ధతుగా ఈ కార్యక్రమం జరగబోతుందని, ఆ కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా, దేశంలో శాంతి నెలకొనేలా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశానుసారం దాడి ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేశామని, పూర్తిస్థాయి నివేదికను అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే 25న జరగబోయే సిందూర యాత్రకు మహిళామణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్య అకాడమీలో ఉజ్వల భవిష్యత్తు..

**ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ కోర్సులపై ప్రత్యేక దృష్టి... భవిష్య అకాడమీ డైరెక్టర్లు బండి రామిరెడ్డి శ్రీలత**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ లో ఇంటర్మీడియట్ బైపిసి ఎంపీసీ తరగతులు ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ బండి రామిరెడ్డి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్ బైపీసీ లో 440 మార్కులకు గాను 436,430, 420, సెకండ్ ఇయర్ బైపిసి లో 1000 మార్కులకు గాను 991, 985, 984, 982, వంటి రాష్ట్రస్థాయి మార్కులను భవిష్య విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీలో ఐఐటి లేదా మెడికల్ సీటు సాధనకు ఖమ్మం నగరంలో లిమిటెడ్ సీట్లు కలిగిన విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సువిశాల వాతావరణం లో ఏసీ క్లాస్ రూమ్స్ లో అత్యున్నత శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్య ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థుల పాలిట ఒక వరంగా మారింద అని సంస్థ నిర్వాహకులు బండి రామిరెడ్డి తెలిపారు. జూన్ 6 2025 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో నీట్ లాంగ్ టర్మ్ తరగతులు ప్రారంభించబడతాయని డైరెక్టర్ బండి శ్రీలత తెలిపారు. బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కట్టు జట్టమైన సెక్యూరిటీ కలిగిన బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తక్కువ సీట్లు కలిగిన తమ అకాడమీలో ముందస్తుగా చేరి తమ సీటును రిజర్వు చేసుకోవాలని, భవిష్య అకాడమీలో చేరిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన భూక్యా –శంకర్ బద్రి ల కుమార్తె మన్విత, మనోజ్ ( బయ్యారంమండలం మిర్యాల పెంట శివారు సాంబ తండా గ్రామానికి చెందిన మాలోత్ బన్య, అంకి ల కుమారుడు) ల వివాహం కార్యక్రమంలో శనివారం నాడు డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం ఖమ్మం నగర%శీ% ఖానాపురం కు చెందిన బయ్య కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం
వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
అదేవిధంగా వైరా మండలం
అష్ట గుర్తి గ్రామానికి చెందిన గుమ్మ హుస్సేన్ తండ్రిగారైన నాగేశ్వరరావు మరణించడంతో
వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో లోడిగరామయ్య ఉపేంద్రమ్మ, మానుకొండ రవికుమార్ భూలక్ష్మి, లోడిగ కృష్ణకాంత్ ప్రవల్లిక, లోడిగ రాహుల్ కాంత్ అనిత, గుమ్మ సైదులు, గుమ్మ వెంకటేశ్వర్లు, బండారు ప్రభాకర్ భూక్య బాల, పాటిబండ్ల ప్రసాద్,
తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.





## డి.వై.ఎస్.ఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన హుస్నాబాద్ ఫిజికల్ డైరెక్టర్లు.



**హుస్నాబాద్/సిద్దిపేట మే 24(అక్షరం న్యూస్)**
హుస్నాబాద్ ప్రాంతం నుండి సిద్ధిపేట జిల్లా యువజన క్రీడల అధికారిగా ఎంపికైన జంగపల్లి వెంకటనర్సయ్యని సిద్ధిపేట జిల్లా యువజన క్రీడల అధికారిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హుస్నాబాద్ ప్రాంత ఫిజికల్ డైరెక్టరులు కొలుగూరి సత్యనారాయణ రెడ్డి, ఓం ప్రకాష్, ప్రశాంత్, తిరుపతి లు డి.వై.ఎస్.ఓకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేకే



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-24(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం లో గత ఐదు రోజుల క్రితం బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్దూరి శ్రావణ్ కుమార్ వాళ్ళ తండ్రి పెద్దురి బలరాం తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందడం తో వారి కుటుంబాన్ని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. జీవన వృత్తి లో తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందడం బాధాకరమన్నారు. వీరి వెంట ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లా బాల్ రెడ్డి, ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెలి శ్రీనివాస్ గౌడ్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంత రాజు గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బొందుగుల దేవి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి పెండ్యాల నారాయణరెడ్డి ఐనేని బాలరెడ్డి. తాటిపల్లి పద్మారెడ్డి. వట్టిమల్ల రాజేశం. కనీమెని శ్రీనివాస్ రెడ్డి. మూడపెల్లి రాజు. చిగురు రాములు. చిత్తారి రవిమరియు న్యాలం. బాలగౌడ్ న్యాలము దేవయ్య మంద బాలరెడ్డి. రిటైర్డ్ టీచర్ రాంరెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రైతు గిరిజన బిడ్డ ఐఐఎంకు ఎంపిక..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)**
కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామ నివాసి రైతు సమన్వయ సమితి కూసుమంచి మండల మాజీ అధ్యక్షులు బానోతు రామ్ కుమార్ నాయక్ పద్మ ల కూతురు బానోతు జ్యోస్న(20) ఇటీవలే దేశస్థాయిలో నిర్వహించే ఐఐఎం పరీక్ష ఫలితాలలో పంజాబ్ రాష్ట్రంలో నే అమృత్ సర్ సీటు సాధించడం జరిగింది. ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టి సీటు సాధించినందుకు గ్రామ ప్రజలు మరియు కాలేజీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని మరోసారి నిరూపించిన బానోతు జోష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత పరికపల్లి శ్రీనివాస్..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 24 /వైరా (అక్షరంన్యూస్)**
ముదిగొండ మండలం బాణపురం గ్రామంలో నళిని వినయ్ కుమార్ ల వివాహానికి హాజరై నవ దంపతులను అక్షింతలు వేసి జిల్లా కాంగ్రెస్ నాయుకులు మాజి సర్పంచ్ పరికపల్లి శ్రీనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకరేశ్వర్లు ఉపేందర్ శ్రీను కిరణ్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపాఠశాలనుబలోపేతంచేయాలి

**మండల విద్యాధికారి: రాజులు**




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 24/అక్షరం న్యూస్: ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయు లు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చే యాలని మండల విద్యాధికారి రాజులు అ న్నారు శనివారం ఉపాధ్యాయుల ఐదు రో జుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగం గా శనివారంకోర్స్ డైరెక్టర్ ఎల్ రాజులు మాట్లాడుతూ శిక్షణ ముగింపు సందర్భం గా ఉపాధ్యాయులకు 5 రోజులు శిక్షణ కా ర్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణలో వివరిం చిన పద్ధతులనుఆయా పాఠశాలలలో అ మలు చేయాలని మూస పద్ధతిని విడనాడి వినూత్న పద్ధతిలో బోధన చేసి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఉపా ధ్యాయులకు సూచించారు బడిబాట కా ర్యక్రమాన్ని సక్రమంగా వినియోగించుకొని సాధ్యమైనంతవరకు ఎన్రోల్మెంట్ పెంచాల ని సూచించారు సమాజ నిర్మాణంలో ఉపా ధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు ఈ కా ర్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందినఉ పాధ్యాయులు ఉపాధ్యాయినిలు పాల్గొ న్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

**జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్**



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మే 24 / అక్షరం న్యూస్ –: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సీనియర్ బాక్సర్, జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్ అన్నారు. మంచిర్యాలలో శనివారం నుండి ప్రారంభమైన టైసన్ కప్ ఓపెన్ స్టేట్ బాక్సింగ్ పోటీలలో భాగంగా బౌట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్ లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో బాక్సింగ్ పోటీలను నిర్వహించడం ఆషామాషీ విషయం కాదని బాక్సింగ్ పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు. బాక్సింగ్ పోటీలు విజయవంతం కావాలని ఆకాక్షించారు. ఈసందర్భంగా తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ వారు యెర్రా కామేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి, సర్వేశ్ వినయ్, బాబీ, సోనూ తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ లో 573వ ర్యాంకు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని: పావని

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్: గాంధీ**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 24/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాలకు చెంది న విద్యార్థిని పావని పాలిసెట్ ఎంట్రెన్స్ లో తన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో బై పీసీ విభాగంలో 573వర్యాంకు సాధించిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ శనివారం ఒ క ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల నుం డి ఉత్తమ ర్యాంకుసాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు విద్యార్థిని పావనికి కళాశాల అధ్యాపక బృందం తర పునప్రత్యేకంగా అభినందించారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సి పల్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 24/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన కొత్తపేట కిష్టయ్య కుమారుడు కొత్తపేట శ్రీ కాంత్ వివాహ మహొత్సవం ఎల్లారెడ్డి పట్ట ణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్ష న్ హాల్ లో శనివారంఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాజీ జడ్పిటిసి షేక్ గ యాజుద్దీన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించివారికిశుభాకాంక్షలుతెలిపారు

# కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార "గిరిప్రసాద్"...

- తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి నల్లమల..
- లక్షలాది ఏకరాల భూమిని పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్..
- నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం
- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నల్లమల 29వ వర్ధంతి.
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / మే 24 / అక్షరం న్యూస్ – : కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనతగిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ దృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అధ్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కొరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, భూక్యా శ్రీనివాస్, కేశవరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఎయిర్పోర్ట్ అంటూ ప్రజలకు గాలం వేస్తున్న వెంచర్ యజమాని



భద్రాది కొత్తగూడెం / సుజాతనగర్ / మే 24 / అక్షరం న్యూస్ – :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గా ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆశలు ఆకాశాన్ని అంటుతున్నాయి. భూమి ఉన్నా.. లేకపోయినా పచ్చని పంట పొలాలను వెంచర్లుగా మలిచి కోట్లు గడిద్దామన్న ఆశతో జనావాసం లేని భూములను సైతం రియల్ ఎస్టేట్ పేరుతో పొలాలను గజాలుగా కొలిచి అమ్మకాలు చేపడుతున్నారు. ఇదే కోవలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం పంచాయతీలో 14 ఎకరాల వెంచర్ వేసి అభివృద్ధి అంతా ఇటువైపే జరుగుతుందని ప్రజలకు మాయ మాటలు చెప్పి ప్లాట్లు అమ్మకాలు సాగిస్తున్నారు. జనావాసానికి జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న నిమ్మలగూడెంలో 14 ఎకరాలు అనధికార వెంచర్ వెలిసింది. ఈ వెంచర్కు కన్వర్షన్ లేదు, డీటీసీపీ అప్రూవల్ లేదు. అయినా సరే ప్లాట్ల అమ్మకాలు సాగిస్తున్నారు. అదెలా అని అనుమానం రాక తప్పదు ప్రజలకు. ఇక్కడే ఉంది అసలైన ట్విస్ట్ రిజిస్ట్రేషన్లో ఉన్న వ్యవసాయ భూమిని గుంటల రూపంలో అమ్మకాలు సాగిస్తున్నారు. కొనుగోలుదారులకు తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. నిబంధనల ప్రకారం ఒక వెంచర్ వేయాలంటే కన్వర్షన్ తీసుకున్న అనంతరం డీటీసీపీ అప్రూవల్ పొందవలసి ఉంటుంది. అనంతరం ప్లాట్లుగా చేసి పంచాయతీకి మార్టిగేజ్ చేయవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా చేయాలంటే సుమారు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి మాత్రం తెలివిగా వ్యవహరిస్తూ గుంటల రూపంలో అమ్మకాలు సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారు.

కొత్తగూడెం జిల్లాలో ఎయిర్పోర్ట్ వస్తుందని ఈ ప్రాంతమంతా ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందని ఇప్పుడు భూములు కొనుగోలు చేస్తే ఫ్యూచర్ లో కోటీశ్వరులు అయిపోతారు అంటూ మాయ మాటలు చెప్పి నిమ్మల గూడెం వెంచర్లోని ఫ్లాట్లను అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి నిమ్మలగూడెం వెంచర్గా వెలిసిన భూమి విలువ ఎకరం నాలుగు లక్షలు మాత్రమే. నివాసయోగ్యానికి పనికిరాని భూములను అభివృద్ధిని అడ్డం పెట్టుకుని అమ్మకాలు సాగిస్తూ కోట్లు గడుస్తున్నారు. ఏదేమైనా ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాక ఆశలు చూపి ప్రజలను మోసం చేసే వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి...

**సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**

**గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)

గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.

శనివారం సిసిఎల్ఏ కమిషనర్, హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.00 గంటల వరకు జవాబు పత్రాలను, ఉదయం 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు.

పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .

పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. జూన్ 3 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలని సిసిఎల్ఏ అన్నారు. ప్రతి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి నాయబ్ తహశీల్దార్లు నేతృత్వం వహిస్తారన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి జిల్లాలో ఇప్పటికే ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 253 మంది గ్రామ పాలన అధికారుల పరీక్షకు హాజరవనున్నట్లు, ఎస్బిఐటి లో పరీక్షా కేంద్రం ఏర్పాటుచేసి, అన్ని సౌకర్యాల కల్పన చేసినట్లు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి ని నోడల్ అధికారిగా నియమించామన్నారు. పరీక్ష సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 90.706 కిలో ల గంజాయి దహనం...





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24/ తల్లాడ (అక్షరంన్యూస్ )

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టైజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.

ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్ , ఖమ్మం రూరల్, ఖానాపురం హావేలి, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వైరా,తల్లాడ, సత్తుపల్లి, వేంసూరు, వీఎం బంజర, ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.

కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 2 నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్..

- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు..
- రెవెన్యూ అధికారుల నియామకానికి ఆదివారం రాత పరీక్ష, 33 జిల్లా కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు..
- 9-చోట్ల సబ్ రిజిస్ట్రార్ తో పాటు అదనపు సిబ్బంది నియామకం..
- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్..
- వీలైనంత త్వరలో గ్రామపరిపాలనాధికారుల సేవలు -
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)

స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన

విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు.

### అదనపు సిబ్బంది నియామకం..

స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.

### ప్రత్యేక పోర్టల్..

నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.

ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి ఆదివారం నాడు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం విఆర్‌వో , విఆర్‌ఎ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో విఆర్‌వో , విఆర్‌ఎలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..





- సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనుల పరిశీలన...
- నిర్మాణ వ్యాయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలున్నాయ%శీ%టూ సూచనలు..
- వివిధ క్రీడాంశాల్లో శిక్షణ పొందుతున్న చిన్నారులను కలిసి ప్రోత్సహించిన రామ సహాయం.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం:నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. కొత్తగా నిర్మాణం చేపట్టిన సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించారు. అందుకు సంబంధించిన మ్యాప్ ను చూసి.. రూ. 8.5 కోట్లతో చేపడుతున్న ఈ ట్రాక్ నిర్మాణ వ్యయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇందుకు సంబంధించి.. జిల్లా క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. ట్రాక్ వెంట తగ్గించాల్సిన పనుల గురించి ఎంపీ వివరించారు. కచ్చితంగా సూచనలు పాటిస్తామని.. అధికారులు అన్నారు.

లిఅథ్లెటిక్స్, జిమ్, క్రికెట్, స్విమ్మింగ్ పూల్, షటిల్, టేబుల్ టెన్నిస్ , బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులతో మాట్లాడి ఉత్సాహం నింపిన ఎంపీ..లి

సర్దార్ పటేల్ స్టేడియంలోని అథ్లెటిక్ క్రీడాకారులతో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. అప్పట్లో సరైన ట్రాక్ లేక రన్నింగ్ ప్రాక్టీస్ చేసేందుకు పడిన ఇబ్బందులను వివరించారు. తాను జాతీయస్థాయిలో రన్నింగ్ టోర్నీలో పాల్గొన్నానని అన్నారు. క్రికెట్ నెట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ప్లేయర్ల వద్దకు వెళ్లి.. బాగా ఆడాలని సూచించారు. ఈ సందర్భంగా చప్పట్లు కొడుతూ ఘన స్వాగతం పలికారు. ఉషు క్రీడా శిబిరాన్ని సందర్శించగా.. తమ ప్రతిభ పాటవాలను వారు ప్రదర్శించగా.. ఎంపీ అభినందించారు. షటిల్, టెన్నిస్ క్రీడాకారులతో మాట్లాడి.. మరింతగా రాణించాలని సూచించారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి.. కాసేపు గేమ్ ఆడి ఉత్సాహపరిచారు. బాస్కెట్ బాల్ క్రీడాకారుల్లో జోష్ నింపారు.

లివాకర్లకు సౌకర్యాలు కల్పిస్తాం..లి

ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో.. వాకర్లను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి కలుసుకున్నారు. వారితోపాటు వాకింగ్ చేసి.. సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా.. అవసరమైన చోట స్తంభాలు వేయాల్సిందిగా కోరగా.. కచ్చితంగా త్వరలోనే ఇవన్నీ ఏర్పాటు చేయిస్తామని ఎంపీ రఘురాంరెడ్డి అభయవ్విగా.. వారంతా కృతజ్ఞతలు తెలిపారు.





## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

- కరెంట్ షాక్ తో మేక మృతి
- నష్టపరిహారం చెల్లించాలని బాధితుడి డిమాండ్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 24/అక్షరం న్యూస్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో క రెంట్ షాక్ తగిలి మేక మృతి చెందిన సం ఘటన శనివారం చోటుచేసుకుంది వివరా ల్లోకి వెళ్తే ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని5 వ వార్డ్ గండి మాసానిపేట గ్రామానికి చెంది న నాయికోటి కిష్టయ్య తన మేకలను మేప డానికి గ్రామ సమీపంలోని పొలాల్లోకి తీసు కెళ్తున్నాడు అదేక్రమంలోరోడ్డు పక్కనే ప్ర మాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మేక మృతి చెందింది మృతి చెం దిన మేక విలువ సుమారు 35 నుండి 45 వేల వరకు ఉంటుందని బాధితుడు ఆవేద న వ్యక్తం చేశాడు విద్యుత్ అధికారులు త నకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదు కోవాలని డిమాండ్ చేశాడు గతంలో కూడా ఇటువంటి సంఘటనలుచోటుచేసుకున్నా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వారు స్పం దించక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏ ర్పాటు చేయకపోవడంతోనే తిరిగి ఇటువం టి సంఘటన చోటుచేసుకుందని ఇప్పటికై నా విద్యుత్ అధికారులువెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ కు కంచే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

## మాది..ప్రజా ప్రభుత్వం..

- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం..
- గతంలో ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితి ఉండేది కాదు.. ఇప్పుడు సెక్రటేరియట్ కళ కళలాడుతోంది
- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
- చెరువు మాదారంలో పచ్చిరొట్ట విత్తనాల సంచులు, నేలకొండపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24( అక్షరంన్యూస్)





నేలకొండపల్లి: రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. పాలన సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లిలో తిరుమలాపురం తండా, అజయ్ తండా అర్హులైన లబ్ధిదారులు 14 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. చెరువు మాదారంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల సంచులు అందజేశారు. ఈ సందర్భంగా.. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రైతులు, మహిళలు, యువజనుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 80 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. గతంలో పదేళ్లు పాలించి కేసీఆర్ లక్ష కోట్ల తో కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును రూ. 7 వేల కోట్లతో చేపట్టి 20 శాతం మాత్రమే పనులు చేశారని అన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తేనే చట్ట సభలకు పోతున్నామని.. నిరంతరం వారి పక్షాన పని చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి ని కలవలేని దుర్భర పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నిత్యం ప్రజలతో సెక్రటేరియట్ కళకళలాడుతోందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీర్ఘకాల వ్యాధితో జీవితంపై విరక్తి చెంది బావిలో పడి వ్యక్తి మృతి

ఓదెల/ పెద్దపల్లి మే 24 (అక్షరం న్యూస్) పోత్కపల్లి

పోలీస్ స్టేషన్ పరిధిలోగల గోప రాపల్లి గ్రామంలో దీర్ఘకాల వ్యాధి భరించలేక జీవితంపై విరక్తి చెంది బావిలో పడి వ్యక్తి మృతి చెందిన చోటు చేసుకుంది స్థానికులు పోలీస్ స్టేషన్కు సమాచారం అందించడంతో ఎస్సై దీకొండ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించారు ఎస్సై దీకొండ రమేష్ చెప్పిన వివరాల ప్రకారం గోపరపల్లి గ్రామానికి చెందిన గుంపుల కొమురయ్య వయసు 77 సంవత్సరాలు దీర్ఘకాలిక షుగర్ వ్యాధితో బాధపడుతూ అదేవిధంగా ఈ మధ్యన ఫిట్స్ వ్యాధి మరియు పక్షవాతం రావడంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఎవరు లేని సమయంలో ఇంటి సమీపంలో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కొడుకు గుంపుల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి కొండ రమేష్ తెలిపారు.

## న్యాయమైన సమస్యలతో రాండి నవ్వుకుంటూ వెళ్లండి ..నూతన తాసిల్దార్ రాజ్ కుమార్



ఓదెల/పెద్దపల్లి మే24(అక్షరం న్యూస్) ఓదెల రెవెన్యూ కార్యాలయానికి అనేక సమస్యలపై వచ్చే వాళ్ళు న్యాయమైన సమస్యలపై రండి సమస్యలు పరిష్కరించుకొని నవ్వుకుంటూ వెళ్లండని అని నూతన తాసిల్దార్ కె ధీరజ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా శనివారం అక్షరం ప్రతినిధితో తన కార్యాలయంలో మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే వాళ్ళు న్యాయమైన సమస్యలతో వచ్చి సమస్యలు పరిష్కరించు కొని నవ్వుకుంటూ వెళ్లాలని అదేవిధంగా ఎలాంటి పైరవులు లేకుండా నేరుగా తమ దగ్గరికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని పైరవీల బారినపడి మోసపోకూ దదని అన్నారు అదేవిధంగా గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉన్నదని ప్రతి ఒక్కరి న్యాయమైన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని పరిష్కార మార్గమే తమ ధ్యేయమని అన్నారు అదేవిధంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు

## నూతన తాసిల్దార్ కు శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ఓదెల/ పెద్దపల్లి మే 24(అక్షరం న్యూస్)

నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన. కె దిరాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కొంతమంది ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని కాస్తు చేసుకుంటున్నారని బడా భూస్వాముల చెర నుండి భూమిని రక్షించి ఎలాంటి భూమి లేని నిరుపదలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు దానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా న్యాయమైన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడక మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య నాయకులు రాజేశం మాధవరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

## 50వ ఏట లో అడుగు పెడుతున్నా ఖమ్మం రోటరీ క్లబ్..






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : సరిగ్గా ఇదే మాసం, ఇదే రోజు 1976వ సంవత్సరంలో ఖమ్మం రోటరీ క్లబ్ ఆవిర్భవించింది . ఎన్. మధుర బాబు అధ్యక్షుడిగా ఖమ్మంలో ఈ రోటరీ క్లబ్ స్థాపన జరిగింది . ఆనాటి నుంచి ఎన్నెన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగిన ఖమ్మం

రోటరీ క్లబ్ ప్రస్తుతం 49వ సంవత్సరం పూర్తి చేసుకుంటూ 50వ సంవత్సరంలో అడుగు పెట్టబోతోంది . ఈ సుదీర్ఘకాలంలో రోటరీ క్లబ్

తన సేవా కార్యక్రమాలను బహుముఖాలుగా విస్తరించుకుంది . తన ప్రస్థానంలో క్లబ్ ఉచితంగా కృత్రిమ కాళ్ళ పంపిణీ , సగం ధరలకే డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించి , విశేషమైన సేవలకు శ్రీకారం చట్టింది . ఖమ్మం నగరంలో రోటరీ నగర్ అనే ప్రాంతం రోటరీ క్లబ్ వల్లనే ఉద్భవించింది . పేదలకు ఇళ్ల స్థలాలు సాధించిన ప్రాంతానికి రోటరీ క్లబ్ కారణంగా రోటరీ నగర్ ఏర్పాటు అయింది . ఆ సమయంలో ఆ ప్రాంతంలోనే చాలాకాలం తన విధులు నిర్వహించిన రోటరీ క్లబ్ అనంతర కాలంలో ప్రస్తుతం ఎన్ ఎస్ పి రోడ్డులో కొత్త బస్టాండ్ కి సమీపంలో 3 వేల గజాల విస్తీర్ణం లో , 2001 లో క్లబ్ సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకొని , విస్తృత స్థాయి సేవలకు సన్నాహాలు ప్రారంభించింది . 1990లో లింబ్ సెంటర్ ను ప్రారంభించి , జైపూర్ టెక్నాలజీతో కూడిన కృత్రిమ కాళ్ళను ఇక్కడే తయారుచేసి , కాళ్లు లేని పేదలకు ఉచితంగా అందజేయడం ప్రారంభించింది . ఇప్పటివరకు సుమారు 13 వేల మంది లబ్ధిదారులకు కృతిమ కాళ్ళను పంపిణీ చేసింది . వ్యక్తిగత ప్రయోజనాల కు మాత్రమే పరిమితం కాకుండా సామూహిక ప్రయోజనాలకు సైతం రోటరీ క్లబ్ తన సేవలను వినియోగిస్తోంది . ఖమ్మం జిల్లాలోనే గల పాపటపల్లి పంచాయతీ కేంద్రంలో ఉన్నటువంటి బుగ్గ వాగు పై 32 లక్షల వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ కు కూడా వితరణ చేసింది . ఫలితంగా 305 గ్రామాలు , 315 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్న సన్న కారు రైతులకు లబ్ధి కలుగజేసింది . ప్రభుత్వాల కన్నా ముందు పోలియో నివారణకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టిన రోటరీ క్లబ్ . ప్రపంచంలో కేవలం పాకిస్తాన్ , ఆఫ్ఘానిస్థాన్ దేశాలను మినహా ఇస్తే ప్రపంచంలో పోలియో ను అంతం చేసింది . ప్రస్తుతం ఖమ్మం రోటరీ క్లబ్ అధ్యక్షులుగా నల్లమోతు రవీంద్ర నాథ్ , కార్యదర్శి హరి శ్రీనివాస్ , డిస్టిక్ గవర్నర్ పలివేల భూషణ్ రావు , డిప్యూటీ గవర్నర్ దొడ్డప్ప నేని సాంబశివరావు నేతృత్వంలో ఈ 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా రోటరీ క్లబ్ ఆవరణలో సగం ధరలకే వివిధ పరీక్షలకు డయాగ్నొస్టిక్ సెంటర్ ను పేదల అభ్యున్నతికి 20 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయడం ద్వారా మరోసారి రోటరీ క్లబ్ తన సేవ తత్పరతను చాటుకుంది . వీటన్నిటితో పాటు పేద ప్రజానీకానికి బోర్ వెల్స్ , హ్యాండ్ బోర్ వెల్స్ , గేదెలు , వీల్ చైర్స్ , ట్రై సైకిల్ లను ఉచితంగా లబ్ధిదారుడి కొద్ది భాగస్వామ్యంతో కుట్టు మిషన్ లను తన నిరంతర సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది అందజేస్తోంది . అదేవిధంగా ప్రతి సంవత్సరం లింబ్ ( మొబైల్ ) క్యాంపులను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తోంది . ఖమ్మం నగరంలో కనీ విని ఎరుగని రీతిలో మొదటిసారిగా మున్నేరు వరద అనేక నది పరివాహక ప్రాంతాలను నిండా ముంచింది . ఆయా ప్రాంతాలలో నివసించే పేద ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారు . ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సేవా సస్థలు ముందుకు వచ్చి , సహాయ సహకారాలు అందజేస్తున్న క్రమంలో రోటరీ క్లబ్ ఈ సమయంలో చేసిన సేవా కార్యక్రమాలు ఎంతో అమూల్యమైనవి . నిరాశ్రులై సహాయక శిబిరాలలో దాచుకున్న 2005 మందికి భోజనాలు , వంటసామరాగ్రితో కూడిన కిట్లను , వరద ప్రభావిత కళాశాలలో , పాఠశాలలో బెంచీలు , కాంపౌండ్ వాల్స్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసింది . వరద బాధితులకు 25 లక్షలు , ఆయా స్కూల్లకు 16 లక్షలు ఖర్చు చేసి , అందరికన్నా ముందు తన సేవలను వినియోగించింది . ఖమ్మం జిల్లా లో ప్రస్తుతం 105 రోటరీ క్లబ్ లు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అంద చేస్తున్నాయి . ఈ సంవత్సరం కొత్తగా ఖమ్మం రోటరీ క్లబ్ లో ఐదుగురు సభ్యులు చేరగా మరో 9 మంది కొత్త సభ్యులు చేరనున్నారు . ప్రస్తుత 2024 - 25 ఆర్థిక సంవత్సర కాలంలో సుమారు 1000 మందికి లింబ్ ( కృత్తిమ కాళ్ళ ) ను 40 లక్షల వ్యయం తో వితరణ గావించిన ఖమ్మం రోటరీ క్లబ్ , 50 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో 50 కొత్త ప్రాజెక్టులను అమలు చేయాలని నిర్ణయించుకుంది . తమ సొంత నిధులను కూడా వెచ్చించి , సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ అభినందిస్తూ తమ శుభాకాంక్షలు ప్రకటిస్తున్నారు . ఖమ్మం రోటరీ క్లబ్ మరిన్ని వ్యక్తిగత , సామూహిక ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ మరిన్ని సేవలను విస్తృతంగా తలా పెట్టాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు . ఇదిలా ఉండగా రోటరీ క్లబ్ సభ్యుల సేవనిరత , క్లబ్ లా పనితీరుకు ఈ ఉదంతం గుర్తు చేసుకోక తప్పదు . ఉభయ తెలుగు రాష్ట్రాలు , 105 క్లబ్ ల గవర్నర్ ( 3150 ) ఆర్ టి ఎన్ కాత్ర గద్ద శరత్ చౌదరి పిలుపుమేరకు 105 రోటరీ క్లబ్బు లు , ఖమ్మం రోటరీ క్లబ్ కేవలం మూడు రోజులలో వరద ప్రభావిత ప్రజానీకం సహాయార్థం యుద్ధ ప్రతిపాదికపై 35 లక్షల రూపాయలను సేకరించి పంపిణీ చేయడం విశేషం .





## కాంగ్రెస్ ప్రభుత్వంలో జోడెడ్లలా సంక్షేమం...

- నిర్ణీత గడువు లోపు గ్రామాలలోఅంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి..
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం /కూసుమంచి : కాంగ్రెస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం కూసుమంచి మండలాల్లో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 3.75 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 3.15 కోట్లతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 2.80 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, కూసుమంచి మండల ఇన్ చార్జి తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు



డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు–..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం–టె–డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.

# గేమ్‌ఛేంజర్ ఏడున్నర గంటల నిడివి

**చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు**




రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వం వహించిన చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని ఉద్దేశించి చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా నిడివి ఏడున్నర గంటలన్నారు. శంకర్‌తో వర్క్ చేయడం తనకు మంచి అనుభూతిని అందించలేదన్నారు. గేమ్‌ఛేంజర్'కు ఎడిటర్‌గా నేను కొంతకాలం వర్క్ చేశా. నేను వర్క్ చేసినప్పుడు ఆ సినిమా నిడివి సుమారు ఏడున్నర గంటలు. దానిని నేను మూడు గంటలకు ట్రిమ్ చేశా. మూడేళ్ల తర్వాత నాకు వేరే కమిట్‌మెంట్స్ ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి పక్కకు జరగాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తూ ఇది నాకు సరైన అనుభూతిని అందించలేదని షమీర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'గేమ్ ఛేంజర్' నిడివి గురించి ఎడిటర్ చెప్పిన మాటలు తమని షాక్‌కు గురిచేస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. నేను అనుకున్న దానిప్రకారం ఈ సినిమా నిడివి 5 గంటల వరకు ఉండాలి. సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సివచ్చింది. దీంతో కథ అనుకున్నవిధంగా రాలేదని శంకర్ అన్నారు.




# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే..కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 24 /వైరా (అక్షరంన్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు .

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీలసహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలుకల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్‌రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్,

విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్,హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో ది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.

ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా

విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రజలను ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయంఉపాధి అవకాశాలు కల్పిస్తామని

స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా


ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, సింగరేణి సిఎండి బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి ,నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు , సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, మేడ ధర్మారావు , స్వర్ణ నరేందర్, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, కోసూరు శీను , దొబ్బల సౌజన్య , నంబూరి కనకదుర్గ,ధర్నా రాశేఖర్, కొప్పురావూరి శబరి నాథ్ , మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.






# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్




**మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు– ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ప్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ –టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ–జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609